విశాలాంధ్ర నంద్యాల

www.visalaandhra.com

కర్నూలు, మంగళవారం 25,జూలై 2023

నాయి బ్రాహ్మణుల భూ సమస్యలు పరిష్కారం చేయాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నియోజకవర్గంలోని రుద్రవరం మండలం ఆలమూరు గ్రామంలో నాయి బ్రాహ్మణ భూ సమస్యపై న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవార ఆళ్లగడ్డ సీపీఐ తాలూకా సమితి ఆధ్వర్యంలో వందలాది మంది స్థానిక మార్కెట్ యార్డ్ నుండి డిఎస్పీ కార్యాలయం వరకు ప్రదర్శనగా నినాదాలు చేస్తూ డీఎస్పీ కార్యాలయంలో వంటవార్పు నిర్వహించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ ఆలమూరు గ్రామంలో నాయి బ్రాహ్మణులు తమకు ఓట్లు వేయలేదని పంట పొలాలను మూడు సంవత్సరాలనుండి పంట వేయనియకుండా చేస్తున్న అగ్రవర్ణాల దౌర్జన్యం చేస్తున్నారని, నాయి బ్రాహ్మణు లైన దస్తగిరి, ఓబులేసు వారి పొలాలను రానీకుండా అడ్డుపడుతూ వేదిస్తున్న ఆలమూరు గ్రామ అగ్రవర్ణాల వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆలమూరు గ్రామంలో అగ్రవర్ణాల దౌర్జన్యం ఆపాలని, నాయి బ్రాహ్మణులకు ప్రాణారక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆలమూరు గ్రామంలోని సర్వేనెంబర్ 269లో మంగలి దస్తగిరికి చెందిన పొలంలోకి రస్తా వెళ్లేందుకు గత 50 సంవత్సరాలుగా దారి ఉండేది కానీ అదే పొలానికి పైన ఉన్నటువంటి ఇమామ్ ఖాసిం కూడా పది సంవత్సరాల క్రితం వరకు వెళ్లేవారు. పక్కన ఉన్నటువంటి పొలాన్ని కొన్న ఇమామ్ కాసిం తన పొలంలోకి వెళ్లేందుకు పక్క సర్వే నెంబర్లు రాస్తా ఏర్పాటు చేసుకొని మధ్యన ఉన్న మంగలి దస్తగిరిని గత మూడు సంవత్సరాలుగా పంట వేసుకొనివ్వకుండా ఇబ్బందులు పెడుతూ పొలంలోకి వెళ్ళనివ్వకుండా గ్రామనికి సంబంధించిన నాయకుల ద్వారా బెదిరింపులకు గురి చేస్తూ ఉన్నాడన్నారు. కచ్చితంగా ఒక పొలం నుంచి ఇంకొక పొలం మీదికి వెళ్లేందుకు రాస్తా ఉంటుందని, ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులకు తెలిసిన, రాజకీయ ఒత్తిళ్ల, గ్రామ నాయకుల బెదిరింపులకు భయపడి రెవిన్యూ వారు సహకరించడం లేదన్నారు..నియోజవర్గంలో అనేక గ్రామాలలో ఎస్సీ ,ఎస్టీ, బీసీలపై అగ్రవర్ణాలు అనేక అంశాల పైన వేధిస్తున్నారని వీటి పైన పోలీస్ అధికారులు చొరవ చూపడంలో నిర్లక్ష్యం వహించడం బాధాకరమన్నారు. వెంటనే ఆలమూరు గ్రామ నాయి బ్రాహ్మణలకు న్యాయం జరగకపోతే సీపీఐ, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసేందుకు సంసిద్ధంగా ఉంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాముడు, ధనుంజయుడు, ఆళ్లగడ్డ సీపీఐ కార్యదర్శి భాస్కర్, రుద్రవరం మండల కార్యదర్శి నరసింహులు, రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ సోమన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శ్రీనివాసులు, సీపీఐ గోస్పాడు మండల కార్యదర్శి హరి, నంద్యాల పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న, నాయకులు మధు, లింగయ్య, వెంకటేశ్వర్లు, ఆలమూరు గ్రామ భూ సమస్య బాధితులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్రానికి బిజెపి ఒక శని గ్రహం

విశాలాంధ్ర - డోన్ రూరల్: వైకాపా ,టీడీపీలు రాహు కేతువు లాంటివని బీజేపీ ఒక శనిగ్రహంల వైకాపా, టీడీపీ పార్టీలు రాహు కేతువులుగా దాపురి ంచాయని అటు కేంద్రంలో ,ఇటు రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన చారిత్రక అవశ్యకత ఎంతైనా ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి మరియు నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు జె లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు .సోమవారం డీసీసీ ప్రధాన కార్యదర్శి డోన్ నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ముందుగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పెన్షనర్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం మోసం చేశారన్నారు.రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదాకు పంగనామాలు పెట్టింది, కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ కు స్వస్తి పలికి దుగ్గరాజపట్నం పోలవరం ప్రశ్నార్థకమైందని, విశాఖ రైల్వే జంక్షన్ ప్రస్తావనే లేదని, ఆంధ్రుల ఆత్మ అభిమానానికి ప్రత్యేకమైన విశాఖపట్నం విజయవాడ మెట్రో రైలు ఊసే లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సునీత జిల్లా కార్యదర్శి యు.జనార్ధన్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ అబీబ్ ఖాన్,డోన్ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై శేఖర్ యాదవ్ ,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ యెస్ లక్ష్మణ్ ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగలింగం ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పి.శివరాముడు, సీనియర్ నాయకులు శేషయ్య, దీవన్న ,డోన్ పట్టణ అధ్యక్షులు ఆర్ గోపీనాథ్ రావు డోన్ మండల అధ్యక్షుడు వడ్డె రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ వ్యతిరేకి సీఎం జగన్

విశాలాంధ్ర - బనగానపల్లి : ముఖ్యమంత్రి జగన్ రాయలసీమ

వాసిగా ఉంటూ సీమకు తీరని ద్రోహం అన్యాయం చేస్తున్నాడని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మరియు నంద్యాల పార్లమెంటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జే లక్ష్మీ నరసింహ యాదవ్ విరుచుకుపడ్డారు. సోమవారం యాగంటిలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వై.కా.పా. పాలనలో సీమకు నవమోసాలు జరిగాయన్నారు. శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం రాష్ట్ర హైకోర్టును రాయలసీమలో ఏర్పాటు చేయాలి. కానీ, జగన్ పాలనలో మాటలు తప్ప సీమలో హైకోర్టు లేదు హైకోర్టు బెంచి లేదన్నారు.కడప - మదనపల్లి - బెంగళూరు నూతన రైల్వే బ్రాడ్ గేజ్ మార్గం రాయలసీమ సర్వతో ముఖాభివృద్ధికి ఎంతో దోహదపడుతుంది. కానీ జగన్ ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వని కారణంగా పనులు నిలిచిపోయాయన్నారు.కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని రాయలసీమలో కాకుండా విశాఖలో ఏర్పాటు చేయాలని జగన్ ప్రభుత్వం బోర్డుకు లేఖ రాయడం శోచనీయమన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో (2024) రాయలసీమకు ద్రోహం చేస్తున్న వైకాపా ఉదితర పార్టీలను ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

సర్వీస్ రిక్వెస్ట్ లను క్లియర్ చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : జగనన్న సురక్ష సర్వీస్ రిక్వెస్ట్ లను వితిన్

ఎస్ఎల్ఎలో క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు డిఆర్వో పుల్లయ్య తదితర జిల్లాధికారులు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం ఆడిట్ లో ప్రజల సంతృప్తి స్థాయికి సంబంధించి గుర్తించిన అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిశీలించాలన్నారు. పాణ్యం, గడివేముల, శ్రీశైలం తదితర మండలాల్లో పెండింగ్ ఉన్న ఈకేవైసీని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 215 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డిపిఓ మంజులవాణి తదితర అధికారులు ఆవిష్కరించారు.

ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - వెలుగోడు : వర్షా కాలంలో ప్రజలకు అతిసారం

, మలేరియా వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు డివిజన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కాంతరావు నాయక్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సోమవారం సందర్శించి ఒపి రిజిస్టర్ , ఐపి రిజిస్టర్ మిగతా రిజిష్టర్ లు తనిఖీ చేయడం జరిగింది.పీల్డ్ స్టాఫ్ , ఏఎన్ఎం , ఆశా లకు స్కూల్ , విద్యార్థుల ఆప్ ల గురించి తెలియ జేశారు. జెడ్పి స్కూల్ సందర్శించి ఐరన్ రిజిష్టర్ , మధ్యాహ్న భోజనం పరిశీలించారు. బి.సి.కాలనీలోని 4 అంగన్ వాడి సెంటర్ ను , నిర్మాణం లో ఉన్న వి.హెచ్.సి పనులు సందర్శించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి , ఎం.పి.హెచ్.ఇ.ఓ శ్రీనివాసులు , స్టాఫ్ నర్స్ లు , ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

పాఠశాలలో పుస్తకాలు,పెన్నుల పంపిణీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని విశ్వరూపనగర్ కాలనీలో

ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యుత్ డిఈఈ రవికాంత్ చౌదరి సోమవారం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. డిఈఈ రవికాంత్ చౌదరి నంద్యాల నుండి ఆళ్లగడ్డకు రెండు రోజుల క్రితమే బదిలీపై వచ్చారు. ఆయన శ్రీ నృసింహ సేవా వాహిని కర్నూలు జిల్లా అధ్యక్షులుగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ కంబగిరి, విద్యుత్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రిజం భూముల రాంకో కొనుగోలును ఆపండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేస్తామంటే నమ్మి భూములు ఇచ్చిన రైతులను దగా చేసిన ప్రిజం యజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.సోమవారం మండలంలోని కలవటాల, కోటపాడు గ్రామాలకు చెందిన బాధిత రైతులు తహశీల్దార్ ఈ కార్యాలయంకి తరలివచ్చి తహశీల్దార్ ధోని ఆల్వేడుకు వినతి పత్రం ఇచ్చారు. రెండు గ్రామాలకు చెందిన దాదాపు 50 మంది రైతులు తహశీల్దార్ కార్యాలయం కి తరలివచ్చి రాంకో సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం ప్రిజం కు తాము కోల్పోయిన భూములను కొనుగోలు చేయకుండా చూడాలని వేడుకున్నారు. గ్రామాలకు చెందిన బాధ్యత రైతులు మాట్లాడుతూ 2008 సంవత్సరంలో ప్రిజం సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం రెండు గ్రామాలలో రైతుల నుండి 2000 ఎకరాలకు పైగా పట్టా భూమిని, 1200 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని పరిశ్రమను ఏర్పాటు చేస్తామని కొనుగోలు చేశారని తెలిపారు. భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారన్నారు. 15 సంవత్సరాలు దాటిన ఇప్పటికీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయలేదని, అప్పటినుండి భూములను బీడుగా ఉన్నాయన్నారు. మైనింగ్ లీజు గడువు ముగియడంతో 2021 సం,, మార్చి నెలలో పబ్లిక్ హియర్ రింగ్ జరిపి అదే సంవత్సరం అక్టోబర్ లో ఫ్యాక్టరీ నిర్మాణ పనులు చేపడతామని ఎమ్మెల్యే ఆర్డీవో సాక్షిగా యాజమాన్యం అగ్రిమెంట్ ఇచ్చారని తెలిపారు. పరిశ్రమను ఏర్పాటు చేయకపోగా రైతులకు తెలియకుండా ప్రిజం యజమాన్యం రాంకో సిమెంట్ వారికి భూములను విక్రయిస్తున్నారన్నారు. 15 సంవత్సరాల క్రితం ప్రిజం యాజమాన్యానికి భూములమ్మిన ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా తీవ్రంగా నష్టపోయామన్నారు. పరిశ్రమ నిర్మిస్తామంటేనే తాము ప్రిజం యజమాన్యానికి భూములు ఇచ్చామని, పరిశ్రమను ఏర్పాటు చేయకుండా భూములను ఇతర పరిశ్రమకు అమ్ముకుంటున్నయాజమాన్యంపైప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రిజం నుండి నష్టపరిహారం ఇచ్చేలా ప్రభుత్వం చూడాలన్నారు. రాంకో, ప్రిజం యజమానులతో మాట్లాడి పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చేయించి రెండు గ్రామాల రైతుల అభిప్రాయాలను తెలిపే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. ప్రిజం,రాంకో యాజమాన్యం వారు భూములు కోల్పోయిన రైతులకు స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఎలాంటి మైనింగ్ మరియు ఇతర కార్యక్రమాలు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్ల రహదారిపై ప్రమాదాలు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : కర్నూలు గుంటూరు రహదారి గుంతలమయంగా మారి ప్రమాదాలకు నిలయంగా ఉందని నేషనల్ హైవే అధికారులకు కళ్ళు కనిపించడం లేదా అని ఈ రోడ్డుపై ప్రయాణించే అధికారులైన స్పందించి గుంతలను పూడ్చె విధంగా చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా నాయకులు ఎం రమేష్ బాబు, శేషన్న లు డిమాండ్ చేశారు. సోమవారం మల్లెం గ్రామంలో కర్నూలు, గుంటూరు రహదారి పై గుంతలను పూడ్చాలని సీపీఐ ఆధ్వర్యంలో రహదారిపై నిరసన తెలియజేశారు. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం రాకపోకలకు నిలయంగా మారిన కేజీ రోడ్డు గుంతల మయంగా మారిందని గతంలో కాంట్రాక్టర్ నాణ్యత లేకుండా రోడ్డు వేయడం వల్లనే ఈ గుంతలు ఏర్పడ్డాయని అధికారులు మామూళ్లకు అలవాటు పడి రోడ్డును పాడు చేస్తున్నారని వారు అన్నారు. నందికొట్కూరు నుండి ఆత్మకూరు వరకు అనేక గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు వాహనదారులు హాస్పటల్లో చికిత్సలు పొందుతున్నారని ఈ విషయం పై అధికారులు నిర్లక్ష్యం వేయడం తగదు అన్నారు. తక్షణమే నందికొట్కూరు నుండి ఆత్మకూరు వరకు ఏర్పడిన గుంతలను పూర్చకపోతే సీపీఐ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటానికి సిద్ధపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నరసింహ,రాజు మౌలాలి,భాష గ్రామస్తులు ఆనందం, మోహన్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులపై రేంజ్ అధికారి కక్ష సాధింపు

విశాలాంధ్ర - వెలుగోడు : సోమవారం స్పందనలో కలెక్టర్ మనజీర్

జిలాని కు వెలుగోడు మండలం గట్టు తాండవాసులు అటవీశాఖ అధికారుల నుండి ఎదుర్కొంటున్న సమస్యలను వేధింపులను మొరపెట్టు కున్నారు. రాజు నాయక్ మాట్లాడుతూ గట్టు తండా వాసులు 30 కుటుం బాలు అడివిలో నివసిస్తూ ఆవులను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నామని ,అడవిలో ఆవుల మేతకు మేపుకుంటుంటే వెలుగోడు రేంజ్ అధికారి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ గిరిజనుల పట్ల మానసికంగా వేధింపులు గురి చేస్తున్నారని కలెక్టర్ ముందు మొరపెట్టుకున్నారు.

స్పందించిన జిల్లా కలెక్టర్ : గిరిజనులు పడుతున్న అవస్థలపై జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామాన్ వెంటనే స్పందించి స్పందనలో నుంచే ఆత్మకూరు డిఎఫ్ఓకు ఫోన్ చేశారు అయితే వారు కాల్ లిఫ్ట్ చేయలేకపోవడంతో గిరిజన సంక్షేమ శాఖ అధికారికి సమస్య గురించి తెలిపి ఇది వెంటనే పరిష్కరించి ఆవులను మేపుకోవడానికి అడవిలో అనుమతి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జీవిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, గట్టు తాండ గ్రామ పెద్ద కోడావత్ సక్రు నాయక్, వెలుగోడు వైస్ ఎంపీపీ కోడావత్ శంకర్ నాయక్, గోన బద్దు నాయక్, రెడ్డి నాయక్, చిన్న నాయక్, జీవిఎస్ సోషల్ మీడియా విక్రమ్ నాయక్ బాలు నాయక్, పాల్గొన్నారు.

కాచింతల క్షేత్రంలో వరుణ యాగం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : స్థానిక కాచింతల క్షేత్రం సమీపంలో సోమవారం వరుణ యాగం జరిగింది. ఎరువుల దుకాణాలు, క్రిమి సంహారక మందులు, విత్తన దుకాణదారులు, రైతులు సమిష్టిగా ఈ వరుణ యాగాన్ని నిర్వహించారు. వర్షాలు సకాలంలో కురవాలని, రాష్ట్రం పాడిపంటలతో కలకలలాడాలని మనస్ఫూర్తిగా వరుణ దేవుని కోరుతూ ఈ యాగం నిర్వహించడం జరిగిందని మహాలక్ష్మి ఫర్టిలైజర్స్ అధినేత రంగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ యాగంను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో రైతులు తరలి రావడం జరిగింది.వర్షం కోసం కాలభైరవునికి బోనాలు: మండలంలోని చిన్న కందుకూరు సమీపంలో ఉన్న కాలభైరవ క్షేత్రంలో సోమవారం బోనాల పండుగ నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో కాలభైరవునికి బోనాలు సమర్పించారు. 14 సంవత్సరాలకు ఒకసారి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని కాలభైరవ స్వామి అర్చకులు సేకరయ్య, శివరామయ్య, ఈశ్వరయ్యలు తెలిపారు. వర్షాలు సకాలంలో కురవాలని మహిళలు భక్తిశ్రద్ధలతో కాలభైరవునికి బోనాలు సమర్పించడం జరిగిందని వారు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిల క్షేత్రంలో ఈనెల 26 నుండి 28వ తేదీ వరకు మూడు రోజులపాటు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాలాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహోబిలం 46వ పీఠాధిపతి స్వామి ఆశీస్సులతో సేలం తమిళనాడుకు చెందిన శ్రీ భక్త వర ప్రసాద ఆంజనేయ స్వామి ఆశ్రమం వారి ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించను న్నట్లు తెలిపారు. దిగువ అహోబిలం లోని టీటీడీ కల్యాణ మండపంలో వైద్య శిబిరం నిర్వహించినట్టు తెలిపారు. అహోబిలం, ఆళ్లగడ్డ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

రైతు సంక్షేమ అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : రైతు సంక్షేమ అభివృద్ధికి వైసీపీ

ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఉపాధి కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం మండలంలోని జిల్లేడు బుడకల, మాదాపు రం, ఓబులాపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి గుమ్మనూరు జయరాం ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి గడపగడపకు వైసీపీ ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు విత్తనాలు,ఎరువులకు ఇబ్బందులు పడకుండా ఉండడా నికి సచివాలయంలో రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటుచేసి రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. రైతు సంక్షేమానికి ప్రతి ఏటా పంటల బీమా, రైతు భరోసా కింద పరిహారం అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. జిల్లేడు బుడకల గ్రామంలో ఎస్సీ కాలనీలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ను మార్చాలని, సిసి రోడ్డు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని అదేవిధంగా మాదాపురం గ్రామంలో త్రాగునీటి సమస్య తీర్చాలని ఆయా గ్రామస్తులు మంత్రికి విన్నవించుకున్నారు. అందుకు స్పందించిన మంత్రి గడపగడప కార్యక్రమంలో సచివాలయానికి మంజూరయ్యే నిధులతో వాటిని పూర్తి చేయిస్తామన్నారు. పత్తికొండ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై భూపాలుడు అద్దూరిలో బందోబస్తు నిర్వహించారు. సొంత గ్రామంలో ఆస్పరి మాజీ జెడ్పిటిసి బోజ్జమ్మ, దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు గడపగడప కార్యక్రమానికి హాజరు కాకపోవడం గమనర్హం.గుమ్మనూరు సోదరులు శ్రీనివాసులు, నారాయణస్వామి, మండల జడ్పిటిసి కిట్టు, ఎంపీపీ లక్ష్మీదేవి భర్త లుముంబా, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, వైసిపి మండల నాయకులు మోహన్ రెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, నారాయణరెడ్డి, దివాకర్ నాయుడు, ఎల్ కే.శీను రామచంద్ర, కొత్తపేట బాబు, దస్తగిరి,కౌలుట్ల పాల్గొన్నారు.

అత్యాచారం చేసిన వారిని ఉరితీయాలి

విశాలాంధ్ర - ప్యాపిలి : 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశం

తలదించుకునే విధంగా మణిపూర్లు రాష్ట్రంలో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనను ఖండిస్తూ ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్యాపిలి పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్ మాట్లాడుతూ మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ అడవుల్లోకి తీసుకొని వెళ్లి మాన భంగము చేసి దుర్మార్గుల ఒక వీడియో వైరల్ అవడంతో ఈరోజు మీడియా ముందుకు వచ్చి ఈ సంఘటనలను చూస్తుంటే నాకు బాధేస్తుంది అనడం చాలా సిగ్గుచేటన్నారు. ఈ అల్లర్లకి కారణం బిజెపి చేతకాని పరిపాలనేనని తక్షణమే మణిపూర్ రాష్ట్రం సీఎం బిరిన్ సింగ్, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ,దేశ ప్రధాని నరేంద్ర మోడీ తక్షణమే రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐ ఎస్ ఎఫ్ నాయకులు విద్యార్థులు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

యువత జీవితాలు నాశనమవుతున్నాయి

విశాలాంధ్ర - నంద్యాల : సమాజంలో చెడు వ్యసనాలకు

బానిసలైన యువత జీవితాలు నాశనమవుతున్నాయని నిర్మాత రమేష్ తోడేటి పేర్కొన్నారు.నంద్యాల పట్టణంలో టీఆర్ ప్రొడక్షన్స్ వారి దొంగలపాలెం సినిమాను సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైసీపీ లీగల్ సేల్ పట్టణ అధ్యక్షులు ప్రతాపరెడ్డి క్లాప్ కొట్టగా, శ్రీనివాస్ రెడ్డి కెమెరా ఆన్ చేసి సినిమా షూటింగు ప్రారంభించారు. ఈ సినిమాకు నిర్మాత రమేష్ తోడేటి, డైరెక్టర్ బ్రహ్మానాయుడు సారథ్యంలో హారర్ అండ్ కామెడీ ఫుల్ ఎంటర్ టైన్మెంట్ విభిన్న కథ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బ్రహ్మానాయుడు, నిర్మాత రమేష్ మాట్లాడుతూ సమాజంలో యువత చెడు మార్గాల్లో చెడు వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్న జీవిత సత్యాన్ని సమాజానికి చూపించే ప్రయత్నమే ఈ సినిమా ముఖ్య ఉద్దేశమని, ఇలాంటి సినిమాల వల్ల సమాజంలో కొంతైనా మార్పు వస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఓపి అరుణ్ కుమార్, వెంకీ, మ్యూజిక్ అనిల్ కుమార్, నటీనటులు, చిత్రం యూనిట్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు భూమి పూజ

విశాలాంధ్ర - బనగానపల్లి: మండల పరిధిలోని పలుకూరు

గ్రామంలో ఎస్టీ కాలనీలో పలుకురు గ్రామ సర్పంచ్ కోనేటి సుమలత మరియు నంద్యాల యువజన సంఘం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డిల ఆద్వర్యంలో సీసీ రోడ్డుకు సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గుండం నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పది లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మించడం జరుగుతుందని దీంతో ఎన్నో ఏండ్లుగా ఎస్టీ కాలనీలో రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నారని గుర్తించి నూతన రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిమపురం సర్పంచ్ అల్లె సురేష్ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ దస్తగిరి, ఏదర్శి దస్తగిరి, ప్రసాద్, వెంకటేశ్వర్లు, జాను, ఎరుకలి నాగన్న కుమారులు పాల్గొన్నారు.

సివిల్ తగాదాల్లో పోలీస్ శాఖ జోక్యం చేసుకోదు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రుద్రవరం మండలం ఆలమూరు గ్రామంలో నాయి బ్రాహ్మణుల పొలం రస్తా సమస్యలో తాము జోక్యం చేసుకోలేమని డిఎస్పీ వెంకట రామయ్య తెలిపారు. సీపీఐ నాయకులు ఇచ్చిన అర్జీ పై ఆయన మాట్లాడుతూ ఈ సమస్య ఇదివరకే కోర్టు పరిధిలో ఉన్నందువల్ల సివిల్ వ్యవహారాలలో పోలీస్ శాఖ జోక్యం చేసుకోకూడదు అన్నారు. రస్తా సమస్య బాధితుడు కోర్టు ద్వారా అప్పీల్ కు వెళ్ళవచ్చున్నారు.

యాదవాడ మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని యాదవాడ మాజీ సర్పంచ్, సీనియర్ వైకాపా నాయకులు బోల్లపు శంకర్ రెడ్డి సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి గ్రామానికి వెళ్లి శంకర్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు.. కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. అనంతరం శంకర్ రెడ్డి అంతిమ యాత్రలో గంగుల పాల్గొన్నారు. ఎంపిపి గజ్జల రాఘవేంద్రారెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 25,జూలై 2023

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, కొత్తపల్లి శాఖ కార్యదర్శి గిడ్డయ్య గౌడ్ డిమాండ్ చేశారు.సోమవారం సీపీఐ కొత్తపల్లి శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ విష్ణు ప్రసాద్ కు స్పందనలో వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ కొత్తపల్లిలో ఆరు నెలల కిందట డ్రైనేజీ కాలువలు తవ్వి వదిలేయడం వల్ల, మురుగునీరు ఇళ్ల ముందుకు చేరుతుందని, గ్రామ ప్రజలు దుర్గంధం భరించలేక అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే దూదేకొండ నుండి కొత్తపల్లి కి వేసిన రోడ్డు మార్గంలో బ్రిడ్జి దగ్గర రోడ్డు వంకరగా వేయడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు వెడల్పు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు కారన్న, గ్రామ నాయకులు మద్దిలేటి, కారుమంచి, గిడ్డయ్య, రామాంజని, నరసింహుడు, రాకేష్, ధనుంజయ, ఉపేంద్ర, రంగడు పాల్గొన్నారు.

19వ వార్డులో మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర- కర్నూల్ సిటీ : నగరం మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 19వ వార్డు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీ కొట్టాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి కమీషనర్ ఏ భార్గవ్ తేజను కోరారు. సోమవారం నగర పాలక సంస్థ కౌన్సిలర్లు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి,,సహాయ కార్యదర్శులు శ్రీనివాసరావు ,మహేష్, నగర కార్యవర్గ సభ్యులు గిడ్డమ్మ, నల్లన్న,కొట్టాల శాఖ కార్యదర్శి కుమార్ కాలనీ ప్రజలతో కలిసి కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీ పార్క్ స్థలాలలో కొట్టాలు వేసుకొని 20 సంవత్సరాల నుండి జీవనం కొనసాగిస్తున్నారని, కరెంటు మీటర్లు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డులు అన్నీ ఉన్నాయని,ఇక్కడ నివసిస్తున్న ప్రాంతంలో రోడ్లు,మురికి కాలువలు, మంచినీటి సౌకర్యం కల్పించి,ఇంటి పన్నులు వేయాలని వారు కమిషనర్ కు వివరించారు.తాగునీటి సమస్యతో పాటు మురికి కాలువలు ఏర్పాటు చేయాలని టెలికాం డిపార్టుమెంటు ఎంప్లాయీస్ హౌసింగ్ సొసైటీకి చెందిన మహేశ్వర రావు, డ్రైనేజీ సమస్య కారణంగా ఏర్పడిన దోమలు పందుల బెడద సమస్యను పరిష్కరించాలని పందిపాడు కు చెందిన షేక్ అల్లావుద్దీన్, తాగునీటి సమస్యను పరిష్కరించాలని రోజా వీధికి చెందిన రాజు, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాల్ నుండి శ్రీరామ నగర్ కు రోడ్డు అనుసంధానం చేయాలని, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని రాజన్న, నాగరాజు, మౌలిక సదుపాయాలు కల్పించాలని జగన్నాథ గట్టు హౌసింగ్ కాలనీ చెందిన పింజరి సుభాన్ భాషలు కమిషనర్ కు అర్జీలు అందజేశారు. పందిపాడు వివిఎస్ ఫంక్షన్ హాల్ లైన్ లో దోమలు ,పందుల బెడద అధికంగా ఉందని మరి కాలువలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని మహబూబ్ బాషా కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. స్పందనలో స్వీకరించిన అర్జీలను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించామని, చతురస్థాయిలో పరిశీలించిన అనంతరం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.అడిషనల్ కమీషనర్ పి.వీ. రామలింగేస్వర్, ఎస్.ఈ.. వేణుగోపాల్, ఇంచార్జ్ సిటీ ప్లానర్ మోహన్ కుమార్ గారు, ఎం.హెచ.వో.విశ్వేశ్వర రెడ్డి, సానిటరీ సూపర్వైజర్ నాగరాజు గారు, మేనేజర్ చిన్నరాముడులు పాల్గొన్నారు.

కర్నాటక మద్యం స్వాదీనం

విశాలాంధ్ర - హొళగుంద :హొళగుంద మండలంలోని హెబ్బటం

గ్రామంలోని బీసీ కాలనీలో కర్ణాటక మద్యం అమ్ముతున్నారనే సమాచారం మేరకు అక్కడికి వెళ్ళగా కర్నాటక మద్యంతోపాటు వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులుతెలిపారు. సోమవారం పోలీసుల కథనం మేరకు హెబ్బటం గ్రామానికి చెందిన పిన్నే ఈరప్ప తన ఇంటి సమీపంలో గల కళ్ళం దొడ్డి లో కర్ణాటక మద్యం అమ్ముతుండగా, మేము వెళ్లి అతన్ని, మరియు మద్యం పట్టుకోగా, అందులో మొత్తం 26 కర్ణాటక మద్యం బాక్సులు ఉన్నాయి. అందులో 23 బాక్స్ ల వరిజనల్ ఛాయిష్ డీలక్స్ విస్కి 90ఎంల్ టెట్రా ప్యాకెట్స్ 2208, మరియు 2 బాక్సల 8పీఎం విస్కీ 180 టెట్రా ప్యాకెట్లు 96, మరియు ఒక బాక్స్ రింగ్ ఫిషర్ బీర్లు 500 ఎంఎల్ 24 బాటిళ్ళు లభ్యమైనాయి. సదరు కర్ణాటక మద్యము ను సీజ్ చేసి, ముద్దాయిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు మరో ఆరుదైన పురస్కారం

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : స్థానిక రవీంద్ర మహిళా ఇంజనీరింగ్

కళాశాలకు మరో అరుదైన పురస్కారం లభించింది. మొన్న హైద్రాబాద్ లో విశిష్టమైన కళాశాలగా గుర్తింపు రాగా నిన్న ' బెస్ట్ ఇంజనీరింగ్ కళాశాల' అవార్డు కళాశాలను వరించింది. కొత్త ఢిల్లీ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ అవార్డును పుదుచ్చేరి పూర్వ లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడి రవీంద్ర విద్యాసంస్థల ఛైర్మన్ జి. వి. యం. మోహన్ కుమార్ కు అందజేశారు. మహిళా సాధికారతను సాధిస్తున్న విద్యాసంస్థలకు ఈ అవార్డును అంద జేస్తున్నట్లు 'ఇండియన్ ఐకాన్ ' నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ జి.వి.యం. మోహన్ కుమార్ మాట్లాడుతూ ప్రప్రథమ మహిళా ఐ.పి.యస్ అధికారిణి కిరణ్ బేడీ చేతుల మీద ఈ అవార్డును అందుకోవడం తనకెంతో సంతోషాన్నిచ్చిందని తెలుపుతూ ఈ అవార్డు తమ భాధ్యతను పెంచిందన్నారు. ఈ అవార్డు సాధించిన సందర్భంగా ఆయన స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వై. పాండు రంగయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఇ. శ్రీనివాసమూర్తి, జీన్ అడ్మిన్ డాక్టర్ యం. గిరిధర్ కుమార్లు అభినందించారు.

కర్నాటక మద్యం స్వాధీనం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలోని గ్రామ శివారులోని నబిసాబ్ దర్గా దగ్గర అదే గ్రామానికి చెందిన ఈడిగ శ్రీనివాసులు సోమవారం కర్ణాటకలోని దిల్సుగూరు క్యాంపు నందు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి అక్రమంగా 95 ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కి 90 ఎం ఎల్ కర్ణాటక టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మహేష్ కుమార్ వెల్లడించారు. శ్రీనివాసులును అరెస్టు చేసి, కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

టీడీపి గెలుపు కోసం సైనికుల్ల కష్టపడాలి

విశాలాంధ్ర-దేవనకొండ : వచ్చె ఎన్నికలలో టీడీపి గెలుపుకోసం

ప్రతి కార్యకర్త సైనికులవలె కష్టపడాలని టీడీపి నియోజకవర్గ ఇంచార్జీ కోట్ల.సుజాతమ్మ ,జిల్లా అధ్యక్షులు బి.టి నాయుడు లు అన్నారు.స్థానిక లక్ష్మీరంగా కళ్యాణమండపంలో ఆలూరు నియోజకవర్గ టీడీపి శ్రేణులతో ఒక్కరోజు శిక్షణతరగతులు నిర్వహించారు. పథకాల పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్న వైసిపి విదానాలను ప్రజలోకి తీసుకెళ్ళి వైసిపి పతనం చుడాలన్నారు.ప్రజల భవిష్యత్ టీడీపి తోనే సాధ్యమన్నారు.టీడీపి నియోజకవర్గం లోని మండల కన్వీనర్లు విజయభాస్కర్‌గౌడ్ ,వరమరెడ్డి ,ఆశోక్‌యాదవ్,తిప్పయ్య ,సుధాకర్ ,అభ్జర్వర్ ఆదినారాయణ , బడిగింజల రంగన్న,సుభాన్ ,మల్లికార్జునగౌడ్,మలకన్న ,వీరేష్ ,నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

ఆధునిక కవులకు మార్గదర్శి గుర్రం జాషువా

విశాలాంధ్ర - పత్తికొండ : ఆధునిక కవులకు మార్గదర్శి గుర్రం

జాషువా అని అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ అన్నారు.సోమవారం అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో గుర్రం జాషువా 52వ వర్ధంతి వేడుకలను పట్టణంలోని శాంతి టాలెంట్ హై స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ మానవ సమానత్వాన్ని కాంక్షించిన కవి గుర్రం జాషువా అని, సామాజిక ప్రయోజనాన్ని కోరుతూ జాషువా అనేక రచనలు రాశారని, తన కవిత్వాన్ని ఆయుధంగా చేసుకొని మూఢాచారాలపైన తన కలం జు లిపించి ప్రతిఘటించారన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, హమీద్, రహంతుల్లా, మహబూబ్ బి, విజయభారతి, ఈశ్వరి, శాంతి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణాన్ని పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : దశాబ్దాకారంగా పెండింగ్ లో ఉన్న రాజోలి బండ డైవర్షన్స్ స్కీమ్ కుడి కాలువ నిర్మాణాన్ని పూర్తిచేసి 40,000 ఎకరాలకు సాగునీరు అందించి మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాలలో వలసలు నివారించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం రోజున సోమప్ప సర్కిల్ నందు సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, సీపీఐ పట్టణ కార్యదర్శి జీ రంగన్న, సీపీఐ మండల కార్యదర్శి బిటి చిన్నాన్న తెలిపారు.మంత్రాలయం ,ఎమ్మిగనూరు నియోజకవర్గాలు అత్యంత వెనుకబడిన ప్రాంతాలనీ, ఆ ప్రాంతాలలో నిత్యం కరువు, వలసలు తాండవం చేస్తున్నాయని, కరువు కాటకాలకు నిలయంగా ఉన్న మంత్రాలయం నియోజవర్గంలో నాలుగు టీఎంసీలు ఉపయోగం గల ఆర్డీఎస్ కుడికాలు నిర్మాణం పూర్తిచేస్తే మంత్రాలయం, ఎమ్మిగనూర్,కోడుమూరు నియోజకవర్గాలకు వరకు 40 వేల ఎకరాలకు సాగునీరు వందలాది గ్రామాలకు తాగునీరు అందించే కల్పవల్లి ఆర్డీఎస్ అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి సమియుల్లా,రైతు సంఘం నాయకులు కెసి జబ్బర్,దాదావళి, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మా గురుడు, మరియు పార్టీ ప్రజాసంఘాల నాయకులు బజారి, విజయేంద్ర,రాజీవ్,కాజా, నరసింహులు, మల్లికార్జున గౌడ్, ఇస్మాయిల్,సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

నందవరం : ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్ అన్నారు. సోమవారం నందవరం లో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని మంత్రాలయ,ఎమ్మిగనూరు నియోజకవర్గా లు అత్యంత వెనుకబడిన ప్రాంతాలు. కరువు, కాటకాలకు ఈ నియోజకవర్గాలు నిలయంగా ఉన్నాయి. నియోజకవర్గల ప్రజలు ప్రతి సంవత్సరం సుదూర ప్రాంతాలకు వలస పోయి బ్రతుకుతూ ఇబ్బందులకు గురువుతున్నారు. త్రాగునీటికి సైతం తుంగభద్ర దిగువ కాలువపై ఆధారపడి ప్రజలు జీవనం చేస్తున్నారు. ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గల అభివృద్ధి కావాలంటే 4 టీఎమ్ సి లతో రాజోలి బండ కుడి కాలువ నిర్మాణమే ఏకైక శరణ్యమన్నారు. సీపీఐ మండల కార్యదర్శి గిడ్డయ్య,సహాయ కార్యదర్శి విజేంద్ర,మునిస్వామి, భీమన్న,దేవేంద్ర, ఐయన్న,ఉరుకుందు, పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023" గ్రామాల ఎంపిక

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023" లో భాగంగా గ్రామాల ఎంపికకు త్వరలో కేంద్ర బృందాలు కర్నూలు జిల్లాలో పర్యటించనున్నాయని కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "జగనన్నకు చెబుదాం - స్పందన" కార్యక్రమంలో "స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023" వాల్ పోస్టర్లను కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆవిష్కరించారు.కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో త్వరలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023" గ్రామాల ఎంపిక కొరకు త్వరలో కేంద్రం నుండి వచ్చే బృందాలు గ్రామాల్లో పర్యటించనున్నాయని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని గ్రామపంచాయతీలలోని గ్రామాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని వచ్చే బృందాలు ముఖ్యంగా గ్రామాలలోని ప్రధాన మరియు అంతర్గత రోడ్లను, మురుగు కాలువలను, చెత్త సేకరణ పై సేకరించిన ఘన, ద్రవ వ్యర్థ పదార్థాలను ఎక్కడికి తరలిస్తున్నారు ఏమి చేస్తున్నారు తదితర అంశాలపై పరిశీలించి గ్రామాలకు గ్రేడ్స్ కేటాయించి గ్రామాల ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో స్వచ్ఛ భారత్ మిషన్ - గ్రామీణ్ కార్యక్రమాలపై దృష్టి సారించి ప్రజల భాగస్వామ్యం పెంపొందించడం పై అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిఆర్ఓ నాగేశ్వరరావు, సిపిఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా వర్తింపచేయండి

విశాలాంధ్ర - చిప్పగిరి : నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తున్నప్పటికీ అన్ని అర్హతలు ఉన్న ఏ ఒక్క పథకముకు నోచుకోలేకపోతున్నామని నంచర్ల గ్రామానికి చెందిన హరిజన రామాంజిని, లాలెమ్మ సోమవారం చిప్పగిరి మండల తహశీల్దార్ కార్యాలయము నందు స్పందన కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ గుండాల నాయక్ వినతి పత్రం ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ నంచర్ల గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 202 బి లో 2.07 ఎకరాలు పొలం కలిగి ఉన్నప్పటికీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రైతుల కొరకు ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం ద్వారా ఒక్క పైసా కూడా మంజూరు కాలేదని, మా అక్క హరిజన లాలెమ్మ ఒంటరి మహిళ పథకం ద్వారా పింఛనుకు అర్హురాలు అవినప్పటికీ ఏ ఒక్క పింఛను అందడం లేదని కనుక మీరే మాపై దయవుంచి

రైతు భరోసా పథకం ద్వారా రైతు భరోసా అందే విధంగా తగు చర్యలు తీసుకొని మా కుటుంబానికి న్యాయం చేయాలని వినతి పత్రం ద్వారా తెలియజేశామన్నారు. ఇందుకు స్పందించిన డిప్యూటీ తహశీల్దార్ గుండాల నాయక్ మాట్లాడుతూ హౌసింగ్ మ్యాపింగ్ లో మీ కుటుంబంలో మీకు సంబంధం లేని వ్యక్తిని నమోదు చేయడం వల్ల మీకు న్యాయం జరగడం లేదని మీ సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి కుటుంబముకు సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండయ్య, వెలుగు ఏపీఎం నాగార్జున, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామ్ నీల, తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శన

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్ ఐఏఎల్, ఐలు ,ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు మహాత్మా గాంధీ విగ్రహం ముందు మణిపూర్ లో మహిళల పైన జరుగుతున్నటువంటి దాడులకు మానభంగాలు హత్యలు , అత్యాచారాలు వ్యతిరేకంగా నిరసన తెలియజేయడం జరిగింది. కొవ్వొత్తుల ప్రదర్శన చేసి నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మణిపూర్ లో మహిళల పట్ల ప్రజల పట్ల జరుగుతున్నటువంటి హింసను అరికట్టాలని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రంగనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బిఎస్ రవికాంత్ ప్రసాద్, కోశాధికారి

పి దస్తగిరి,ఐలు నాయకులు కే కుమార్, ఎస్ లక్ష్మణ్, రవికుమార్ శివశంకర్ ,సీనియర్ న్యాయవాదులు చంద్రుడు ,మురళీమోహన్, సామ్సంగ్ షఫీ ,మహిళా న్యాయవాదులు అరుణ మహిళా రిప్రెటేషన్ జాస్మిన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - ఆదోనిటౌన్ : న్యూ గాంధీనగర్ లోని ప్రభుత్వ

పాఠశాలలో పై అంతస్తులోని ఖాళీగా ఉన్న భవనంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని డీహెచ్‌పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి టీ.వీరేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కు గ్రంథాలయం ఏర్పాటుపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యూ గాంధీనగర్ లో దాదాపు 600 పైబడి కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఈ వీధిలో ఎక్కువ సంఖ్యలో దినసరి కూలీలు ఉండడంతో వారి పిల్లలు పాఠశాల సమయం అనంతరం వారి తల్లిదండ్రులు పనిచేసే చోటకు వెళ్లి సమయాన్ని వృధా చేస్తున్నారన్నారు. ఇక్కడ గ్రంథాలయం ఏర్పాటు చేస్తే పిల్లలు తమ భవిష్యత్తుకు మంచి పునాది వేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా సమితి సభ్యులు ఏ.విజయ్ పట్టణ అధ్యక్షులు టి.వంశీ, సహాయ కార్యదర్శిలు ప్రదీప్, నర్సింహులు పాల్గొన్నారు.

నరేంద్రమోడీ,అమిత్ షాలు రాజీనామా చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మణిపూర్ మహిళలపై జరిగిన అత్యాచారాలు, హత్యలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హెూంమంత్రి అమిత్ షాలు బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి డిమాండ్ చేశారు. యస్సీ యస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి అధ్యక్షతన కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కైలాష్ నాయక్, ఇంటలెక్చువల్ ఆర్గనైజేషన్ నాయకులు ఎక్బాల్, ముస్లిమ్ వెల్ఫేర్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇనాయతుల్లా లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాయలసీమ అధ్యక్షురాలు ఈడిగ భారతమ్మ,నంద్యాల జిల్లా అధ్యక్షురాలు ముడియం సునీత, ప్రధాన కార్యదర్శి కటికె భాను, కర్నూలు టౌన్ అధ్యక్షురాలు రాధ ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి పెద్దఎత్తున మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇస్తామని కలెక్టర్ హామీ

విశాలాంధ్ర- కర్నూలు:ప్రభుత్వ హాస్పిటల్‌లో అన్యాయంగా తొలగిం

చిన 107 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని సోమవారం స్పందనలో కలెక్టర్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప,రాష్ట్ర నాయకులుఎన్.మనోహర్ మాణిక్యం ,ఆదినారాయణ, అనిత రమణ, గోవిందమ్మ లు కలిసి వినతిపత్రం అ స్రందచేశారు. ఎస్ మునప్ప మాట్లాడుతూ తొలగించినటువంటి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని, వారి కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంవత్సరం దాటిపోయినప్పటికీ ఎన్ని ఆందోళన చేసిన సమస్య పరిష్కారం కాకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించిన ఉద్యోగుల కుటుంబాలు వీధినపడ్డాయని, పిల్లల చదువుకొరకు ఇంటి అద్దె కట్టడానికి అనేక ఆర్థిక అవస్థలు పడుతున్నారన్నారు.

మణిపూర్ సీఎంను భర్తరఫ్ చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు : మణిపూర్ అల్లర్లకు నైతిక బాధ్యత వహిస్తూ మణిపూర్ సీఎం ఎన్ బీరన్ సింగ్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ ,ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గాయత్రి ఎస్టేట్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిసన్న, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మునిస్వామిల అధ్యక్షత వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, కారుమంచి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్నలు మాట్లాడుతూ గత మూడు నెలలుగా మణిపూర్ రాష్ట్రం తగలబడతా ఉంటే మణిపూర్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కానీ , కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కానీ పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు .ముగ్గురు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించడమే కాకుండా అత్యాచారం చేసిన దుర్మార్గులను సుప్రీంకోర్టు స్పందించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మొట్టికాయలేసేంతవరకు పట్టించుకోకపోవడం చూస్తూ ఉంటే బిజెపి ప్రభుత్వమే అల్లర్లకు ఊతమిచ్చే విధంగా ఉందని వారు విమర్శించారు. గిరిజన మహిళను రాష్ట్రపతిని చేశామని గొప్పలు చెప్పుకునే బిజెపి నాయకులు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగిస్తావుంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,హెూం శాఖ మంత్రి అమిత్ షాలు ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేసి మహిళలను నగ్నంగా ఊరేగించిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్ ,నగర అధ్యక్షులు చంటి , నగర నాయకులు శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి, కాశి , శివ,రాంబాబు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ: మణిపూర్ మానవ మృగాలను బహిరంగంగా ఉరితీయాలని ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు పెద్దయ్య, హనుమేష్, సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో పట్టణ పురవీధుల గుండా ర్యాలీ చేపట్టి నాలుగు స్తంభాల మండపం దగ్గర ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి వినోద్, పట్టణ కార్యదర్శి విజయ్, నాయకులు మహేంద్ర, సుల్తాన్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను వివస్త్రాలను చేసి ఊరేగించడం దారుణమని సభ్యసమాజం తలదించుకునేల ఈ సంఘటన ఉందని ప్రభుత్వం వెంటనే ని ందితులను అరెస్టుచేసి కఠినంగా శి క్షించాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యలో సోమప్ప సర్కిల్ నందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ మారణ హెూమాన్ని ఆపాలని, కేంద్ర ప్రభుత్వం మౌనం విడాలని, మహిళలపై అమానుషకాండ కు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేయడం జరిగిందిని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజీవ్ ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి సమీవుల్లా కోరారు తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి మణిపూర్ లో తిరుగుతున్న హింసకాండను 160 మందికి పైగా మరణించడం జరిగిన ఆ హింసకాండము అదుపు చేయలేని మణిపూర్ ముఖ్యమంత్రి తక్షణం బర్త్ రాఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మణిపూరు శాంతిని నెలకొల్పాలని వారి డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు ఖాదర్, యువతులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఆలూరు : మణిపూర్‌లో మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడి, నగ్నంగా ఊరేగించిన మానవ మృగాలను ఉరితీయాలని సీపీఐ మండల కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు శివ, ఏఐవైఎఫ్ నాయకులు మునిస్వామి, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పరి : మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని, మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లను అరికట్టాలని, బీజేపీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బస్టాండ్ దగ్గర విద్యార్థినీలతో కలిసి పెద్ద ఎత్తున రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శులు రమేష్, ఈశ్వర్ లు ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.